
వనస్థలిపురంలోని శ్రీలక్ష్మీగణపతి ఆలయ వద్ద ఆలయ చైర్మన్ బుద్దోలు అశోక్‌కుమార్ గౌడ్, తదితరులు


శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చిత్రంలో గణేష్‌యాదవ్, రఘువీర్‌రెడ్డి


జిల్లెలగూడలో చిన్నారులతో కలిసి పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి


క్రిస్టియన్ కాలనీలో వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు హరిందర్ రెడ్డి


బాలాపూర్‌లో బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాతానర్సింహారెడ్డి తదితరులు


ఐఎస్‌సదన్‌లో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి


మలక్‌పేటలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు వంజరి వినోద్‌కుమార్


సాహెబ్‌నగర్‌లో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్‌నాథ్


చావునిలో కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట ఇన్‌చార్జి షేక్ అక్బర్


సలీంనగర్‌లో బీజేపీ అధ్యక్షుడు దినేష్ పటేల్‌తో మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిరెడ్డి

మువ్వన్నెలు మురిసె

- అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు
- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు


పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, మాజీ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు తదితరులు


నాదర్‌గుల్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్


భాగ్యనగర్ రైతు సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బాబు తదితరులు


ఎల్బీనగర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో..

మన్సూరాబాద్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భారత స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు శుక్రవారం వాడవాడలా అంబరాన్నంటాయి. ఎల్‌బీనగర్, హయత్‌నగర్, మన్సూరాబాద్, నాగోల్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్‌మెట్, తుర్కయంజాల్, బడంగ్‌పేట, మీర్‌పేట్, సైదాబాద్, చంపాపేట, సంతోష్‌నగర్, హస్తినాపురం, బీఎన్‌రెడ్డినగర్, దిల్‌సుఖ్‌నగర్, సంతోష్‌నగర్, మలక్‌పేట్, మూసారాంబాగ్, ఛాదర్‌ఘాట్, అజంపుర, ఓల్డ్ మలక్‌పేట్, ప్రాంతాలలో ఈ సందర్భంగా చిన్నలు మొదలుకుని పెద్దల వరకు జాతీయ జెండాలు చేతబూని తమ తమ కాలనీలు, కార్యాలయాలు, పాఠశాలల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ జాతీయ గీతం, వందేమాతరం ఇతర దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో ఆకట్టుకున్నారు. అంతకుముందు పలు నినాదాలతో రోడ్లపై ర్యాలీ నిర్వహించారు. కంచన్‌బాగ్‌లోని మిధానిలో సీఎండీ డాక్టర్ ఎస్‌వీఎస్ నారాయణమూర్తి జాతీయ జెండాలను ఎగుర వేశారు. పలు ప్రాంతాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అహ్మద్ బలాల, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాతానర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములుయాదవ్, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, చింతల అరుణా సురేంద్రనాథ్‌యాదవ్, ఆకుల శ్రీవాణి అంజన్, రాధధీరజ్‌రెడ్డి, కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, జంగం శ్వేతా మధుకర్‌రెడ్డి, సుజాతానాయక్, పవన్‌కుమార్, కళ్లెం నవజీవన్‌రెడ్డి, బొక్క భాగ్యలక్ష్మీ, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, టీపీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మిశ్రీనివాస్, వైస్‌చైర్మన్ కోట్లశ్రీనివాస్, డైరెక్టర్లు మస్రత్ సుల్తానా, మహ్మద్ షకీల్‌లతో పాటు వివిధ పార్టీల సీనియర్ నాయకులు, కాలనీల అసోసియేషన్ల సభ్యులు పాల్గొన్నారు.


తొర్రూర్‌లో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి


వికలాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో ముత్తినేని వీరయ్య, డైరెక్టర్ శైలజ


రంగారెడ్డి కాలనీలో కార్పొరేటర్ బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు రంగారెడ్డి


నాగోల్‌లో డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేంద్రనాథ్ యాదవ్


ఎల్బీనగర్ చౌరస్తా వద్ద టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి


ఎస్ఆర్ఎల్ కాలనీలో కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్


సైదాబాద్‌లో ఎమ్మెల్యే అహ్మద్ బలాల, చెప్పల వెంకటేశం తదితరులు


సైదాబాద్ బస్తీలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి తదితరులు


హస్తినాపురం నందనవనంలో కార్పొరేటర్ సుజాతనాయక్


కంచన్‌బాగ్‌లోని మిధానీలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న సీఎండీ డాక్టర్ ఎస్‌వీఎస్ నారాయణమూర్తి


మన్సూరాబాద్‌లో కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి

ఆర్టీసీ కార్గో, పార్శిల్ వస్తువులకు వేలం

చాదర్‌ఘాట్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌లోని కార్గో, పార్శిల్ సర్వీసెస్ కౌంటర్‌కు చేరి డెలివరీ తీసుకోని వస్తువులకు ఈనెల 18, 19వ తేదీల్లో వేలం వేయనున్నట్లు హైదరాబాద్ జోన్ లాజిస్టిక్ మేనేజర్ బద్రి నారాయణ తెలిపారు. ఇందులో ఎలక్ట్రిక్ వస్తువులు, ఐరన్, బైక్ అండ్ కారు విభాగాలు, కంప్యూటర్ స్పేర్ పార్ట్స్, దుస్తులు, ప్లాస్టిక్, బుక్స్, రెగ్జిన్ ఇతర వస్తువులు వేలం వేయనున్నారని ఆయన వివరించారు. వేలం ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు 9391778825, 91542 98865 నంబర్ల ద్వారా సంప్రదించవచ్చు.


రాంచందర్‌రావును కలిసిన బీజేపీ నాయకులు

బీజేపీ నేత కుటుంబానికి పరామర్శ

చంపాపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ ఉదయ్‌నగర్‌కాలనీకి చెందిన సీనియర్ బీజేపీ నాయకుడు, న్యాయవాది పీఠం ప్రదీప్‌కుమార్ తండ్రి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాంచందర్‌రావు వెంట బీజేపీ నాయకులు మధుకర్‌రెడ్డి, పవన్‌కుమార్, సిల్వేరు అనిల్‌కుమార్, జై సాయి, పాశం శ్రీశైలం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ కార్యవర్గం ఏకగ్రీవం

సరూర్‌నగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ 36వ డివిజన్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కాలనీలో ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పన్నాల తులసిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాలమూరు రాజు, ఉపాధ్యక్షుడిగా పగిల్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా కొత్త రాజేశ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొత్తకాపు పరమానందరెడ్డి, కోశాధికారిగా బేకరీ మురళీధర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బాకు జానయ్య, సామంతుల శేఖర్, జెండాల శ్రీనివాస్, పొన్నాల వెంకటేశ్, పిట్టల శ్రీనివాస్, జి.మదన్‌మోహన్‌గౌడ్, ప్రధాన సలహాదారులుగా మాడుగుల అరవింద్‌శర్మ, కేతారపు సంజీవరెడ్డి, మైలవరం కేశవాచారిని ఎన్నుకున్నారు.

నాయిబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

వనస్థలిపురం, ఆగస్టు 15(ఆంధ్ర జ్యోతి): వనస్థలిపురం నాయిబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ శుక్రవారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఆర్.రవీందర్ నాయి, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సత్యనారాయణ, కోశాధికారిగా కామోజీ నరసింహనాయి, గౌరవ అధ్యక్షుడిగా భిక్షపతి నాయి, సహాయ కార్యదర్శిగా నర్సింగ్ నాయి, సహాయ కోశాధికారిగా మునుగోటి ధన్వంతరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గడల రాజునాయి తదితరులు పాల్గొన్నారు.

ముసారాంబాగ్ బ్రిడ్జిపై తగ్గిన వరద ప్రవాహం

నేటి నుంచి వాహనాల రాకపోకల పునరుద్ధరణకు చర్యలు

చాదర్‌ఘాట్ ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఉప్పొంగి ప్రవహిస్తున్న మూసీ వరద ప్రవాహం ముసారాంబాగ్ బ్రిడ్జిపై శుక్రవారం తగ్గుముఖం పట్టింది. అయినప్పటికి వాహనాల రాకపోకలను పునరుద్ధరించలేదు. గురువారం మధ్యాహ్నం నుంచి ముసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ప్రవాహం మొదలైన విషయం తెలిసిందే. దీంతో మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు ముసారాంబాగ్ బ్రిడ్డిని తాత్కాలికంగా మూసివేశారు. వాహనాల రాకపోకలను గోల్నాక బ్రిడ్జిపై నుంచి మళ్లించారు. శుక్రవారం ఉదయం నుంచి మూసీ వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో వరద ప్రవాహానికి కొట్టుకొచ్చిన బురదతోపాటు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ పారిశుధ్య విభాగం అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినప్పటికి పూర్తిస్థాయిలో తొలగింపు పనులు జరగలేదు. వాహనాల రాకపోకలను శనివారం ఉదయం నుంచి పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు.


కొట్టుకొచ్చిన బురదతో చెత్తకుప్పల మయంగా మారిన ముసారాంబాగ్ బ్రిడ్జి


గత సంవత్సరం పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పురస్కారాన్ని అందిస్తున్న సామ భీంరెడ్డి

విద్యార్థులకు నగదు పురస్కారం

హయత్‌నగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాగన్నగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 10 వేలు, రెండవ స్థానం దక్కించుకున్న విద్యార్థికి రూ. 5వేలు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామ భీంరెడ్డి అందించారు. లయన్స్ క్లబ్ తరపున విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. అంతకు ముందు జాతీయ జెండాను ప్రిన్సిపాల్ చంద్రయ్య ఎగుర వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.


ఆర్యవైశ్య సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్ గుప్తా

ఆర్యవైశ్యుల ఎదుగుదలకు పాటుపడాలి

మన్సూరాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులందరినీ ఏకతాటిపైకి తెచ్చి వారు అన్ని రంగాల్లో ఎదిగేందుకు జైవాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం పాటుపడాలని ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కమిటీ సభ్యులకు సూచించారు. నాగోల్ డివిజన్ పరిధి నాగోల్ లేక్, శుభం కన్వెన్షన్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన జైవాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయాన్ని శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు.


సహోద్యోగి కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎల్‌బీనగర్ పోలీసులు

సహోద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆకస్మికంగా మరణించిన సహోద్యోగి, కానిస్టేబుల్ నల్ల ప్రదీప్ కుటుంబానికి శుక్రవారం ఎల్‌బీనగర్ పోలీసు అధికారులు, సిబ్బంది మానవత్వం చాటుకున్నారు. గత నెల 29న ప్రదీప్ మరణించిన విషయం తెలిసిందే. ఎల్‌బీనగర్ పీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో పోలీసులు ప్రదీప్ భార్య నల్ల సైదమ్మకు రూ. 4,50,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ వినోద్ కుమార్, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చంపాపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని అగ్రికల్చర్‌కాలనీలో శుక్రవారం కాలనీ సంక్షేమ సంఘం, హౌసింగ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గౌని చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంను కాలనీ అధ్యక్షుడు చంద్ర మోహన్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ సుజాతనాయక్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాశీవిశాలాక్షీ అమ్మవారికి పూజలు

కొత్తపేట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కొత్తపేట డివిజన్‌లోని ఆలయాల్లో పవిత్ర శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా నాల్గవ శుక్రవారం స్వామివార్లకు విశేష పూజలు, అర్చనలు, ప్రత్యేక అలంకారాలు చేశారు. స్నేహపురి కాలనీలోని పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వరాలయంలో ఉదయం వేంకటేశ్వర స్వామికి నవకలశ అభిషేకం, కాశీవిశాలాక్షీ అమ్మవారికి పంచామృత అభిషేకం అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామికి రుద్రాభిషేకం చేశారు. అనంతరం కాశీవిశాలాక్షికి గంధం పసుపు, కుంకుమలతో చేసిన అలంకారం భక్తులను ఆకట్టుకుంది.

రైతులకు అపరాధ వడ్డీ తగ్గిస్తే తప్పేనా?

- సస్పెన్షన్‌కు గురైన బాటసింగారం రైతుసేవా సహకార సంఘం చైర్మన్ భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): రాజకీయ దురుద్దేశంతోనే తనకు సస్పెన్షన్ నోటీసులు జారీ చేశారని బాటసింగారం రైతుసేవా సహకార సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ అన్నారు. సంఘంలోని డీఫాల్టర్ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై కేవలం మూడు రోజుల్లోనే జిల్లా సహకార సంఘం అధికారులు సస్పెన్షన్ నోటీసులు జారీ చేస్తారా అని ప్రశ్నించారు. శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామంలో సంఘం డైరెక్టర్లు మొగుళ్ల యాదిరెడ్డి, మేకల రాములు, లక్ష్మమ్మతో కలిసి భరత్‌కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంఘంలోని రైతులకు అపరాధ వడ్డీ తగ్గించానన్న కారణంతో డీసీవో తనకు సస్పెన్షన్ నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. రైతులపై ఉన్న భారం తగ్గించేందుకు అపరాధ వడ్డీని తగ్గించడం తప్పేలా అవుతుందన్నారు. ఫిర్యాదు దారులు వెంటనేసంఘం రుణాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం మాజీఉపాధ్యక్షుడు వడ్డేపల్లి సతీష్‌కుమార్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి


రక్తదానం చేస్తున్న కార్పొరేటర్ మహేశ్వర్‌రెడ్డి, పక్కన భాగ్యలక్ష్మీరెడ్డి

చాదర్‌ఘాట్ ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శాలివాహన నగర్‌లోని శాలివాహన మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ముసారాంబాగ్, గడ్డిఅన్నారం డివిజన్ల కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. బీజేపీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జయప్రకాశ్, ఆసుపత్రి చైర్మన్ సతీష్, ఎండీ ఇందిర పాల్గొన్నారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కార్పొరేటర్లు పిలుపునిచ్చారు.


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి

రక్తదానం అభినందనీయం: తీగల కృష్ణారెడ్డి

సంతోష్‌నగర్, ఆగస్టు15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ అధ్వర్యంలో వందలాది మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్‌కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో సైదాబాద్ చౌరస్తాలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీమంత్రి కృష్ణాయాదవ్, బిజెపి అధికార ప్రతినిధి వీరేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది యువత రక్తదానం చేశారు.